నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


మంగళవారం । 8 । ఏప్రిల్ । 2025 । పేజీలు : 15


## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




5 లో



# ఈదురుగాళ్ల బీభత్సం

గంట పాటు వడగళ్ల వానతో

బెంబేలెత్తిన ప్రజలు

చేతికొచ్చిన పంట నీళ్లపాలు

మామిడి, మిర్చి రైతుల

కంట కన్నీరు

నరసింహ సాగర్ గ్రామంలో

భారీ వడగళ్ల వర్షం



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్) : జిల్లా వ్యాప్తంగా సోమవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన బీభత్సం జిల్లా ప్రజలను బెంబేలెత్తిలా చేసింది. మంగంపేట మండలంలోని నరసింహసాగర్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా ఇటువంటి వడగళ్ల వాన తాము ఎప్పుడూ చూడలేదని గ్రామస్తులు సూర్యప్రతినిధికి తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈదురుగాళ్లతో మిగతా 2లో..



## బస్టాండు రోడ్డు బురదమయం

పగిలిన మంచినీటి పైపులైన్

బస్సుల రాకపోకలతో కుంగిన సిసి రోడ్డు... వృధాగా పోతున్న నీరు

బురదమయంగా మారుతున్న దుకాణ సముదాయాలు

నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు





సరస్వతి పుష్కరాల పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

మే 4 వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలి

సరస్వతీ పుష్కరాల పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

8 లో

## రాళ్లవానతో రైతు బతుకు ఛిద్రం


-చేతికందే పంటలను నేలపాలు చేసిన అకాల వర్షం,

-తడిసి ముద్దయిన కోసిన ధాన్యం,

గాలి వాన బీభత్సానికి విరిగిపడిన చెట్లు విద్యుత్ తీగలు,

నేలరాలిన మామిడి కాయలు, అడ్డంబడిన వరి పంట,

లేచి పడిన ఇంటి పై కప్పులు



2 లో

# ఈదురుగాళ్ల బీభత్సం

మొదటి పేజీ తరువాయి..

కూడిన భారీ వర్షంతో పాటు సుమారు గంటసేపు భారీ సైజులో ఉన్న వడగళ్ల వాన జిల్లా ప్రజలకు కోలుకోలేని నష్టాన్ని మిగిల్చింది. ఈదురు గాలులు వల్ల విద్యుత్ వ్యవస్థ చిన్న బిన్నం కాగా వందల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి చెట్లు కూలిపోయి. విద్యుత్ వైర్లు తెగిపోవడం వల్ల కరెంటు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీనికి తోడు గత నాలుగు రోజులుగా ఆరబెడుతున్న వరి కళలు మిర్చి పంటలు పూర్తిగా వర్షానికి తడిసిపోయి కొన్ని చోట్ల కొట్టుకుపోయాయి ఇక మామిడి తోటల రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు ఈదురుగాలిల వల్ల 60 శాతం నష్టపోగా ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నా అన్నదాతలపై ప్రకృతి పగ పట్టినట్టుగా సోమవారం రాత్రి ఈదురుగాళ్ల భారీ వడ గల వర్షం అన్నదాతలను కోలుకోవాలని దెబ్బతీసింది. జిల్లా వ్యాప్తంగా ప్రజల సంఖ్యలో ఇళ్లపై రేకులు లేచిపోగా రక్షణ కరువై ప్రజల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏది ఏమైనా ప్రకృతి బీభత్సవం ప్రజలను కష

## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గత ఫిబ్రవరి 21వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డ్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# బస్టాండు రోడ్డు బురదమయం



**పగిలిన మంచినీటి పైపులైన్**

**బస్సుల రాకపోకలతో కుంగిన సిసి రోడ్డు**

**వృధాగా పోతున్న నీరు**

**బురదమయంగా మారుతున్న దుకాణ సముదాయాలు**

**నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు**

గణపురం రూరల్ ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్య: గణపురం ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు బురదమయమవుతుంది. గత కొన్ని నెలలుగా మంచినీటి పైప్ లైన్ పగిలి బస్టాండ్ లోపలికి వెళ్లే సిసి రోడ్డు పై నుండి నీరు ప్రవహిస్తూ పరిసరాలు మొత్తం బురదమయ మవుతున్నాయి. దీంతో పరిసరాల్లో ఉన్న దుకాణ సముదాయాలు ముందు నీరు నిలిచి వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు వృధాగా పోవడమే కాకుండా నిరంతరం ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకల వల్ల సీసీ రోడ్డు పూర్తిగా పగిలి కృంగిపోయింది. పైప్ లైన్ పగిలి నెలలు గడుస్తున్నా మిషన్ భగీరథ అధికారులు కానీ స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. పైప్ లైన్ విషయమై మిషన్ భగీరథ అధికారులను సంప్రదిస్తే వారు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. కనీసం గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడంతో బస్టాండ్ రోడ్డు పూర్తిగా బురదమయమై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేసి నీరు వృధాగా పోకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భూపాపల్లి జిల్లా బార్ ఉపాధ్యక్షులుగా బల్ల మహేందర్



**లైబ్రరీ కార్యదర్శిగా అక్షయ**

**మహిళ సంయుక్త కార్యదర్శిగా ప్రియాంక**

**స్పోర్ట్ సెక్రటరిగా శివకుమార్**

**సినియర్ మహిళ ఈసీ మెంబర్గా కవిత**

**ఏకగ్రీవమైన ఐదు పదవులు**

**ఘనంగా సన్మానించిన బార్ అసోసియేషన్**

భూపాలపల్లి, ఏప్రిల్ 07, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా బల్ల మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. గతంలో కూడా జనరల్ సెక్రెటరీ గా భారీ మెజార్టీతో బల్ల మహేందర్ గెలి పోందారు. మహేందర్ చేసిన సేవలకు గుర్తిం పుగా అతని పై పోటీ చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బార్ కు సంబంధించిన ఏ సమస్య పట్ల వెంటనే స్పందించడం , న్యాయవాదులకు అందుబాటులో ఉండడం, ఎవరికి ఏ సేవైనా చేయడం మహేందర్ లక్ష్యం కావడంతో మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. మహిళ సంయుక్త కార్యదర్శిగా ప్రియాంక, లైబ్రరీ కార్యదర్శిగా అక్షయ, స్పోరట్స్ సెక్రటరీగా శివకుమార్, సినియర్ లేడి ఈసీ మెంబర్ గా కవితలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి న్యాయవాది ఎస్ . నాగరాజు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు.



# రాళ్లవానతో రైతు బతుకు ఛిద్రం

**-చేతికందే పంటలను నేలపాలు చేసిన అకాల వర్షం,**


**-తడిసి ముద్దయిన కోసిన ధాన్యం,**

**గాలి వాన బీభత్సానికి విరిగిపడిన చెట్లు విద్యుత్ తీగలు,**

**నేలరాలిన మామిడి కాయలు, అడ్డంబడిన వరి పంట,**

**లేచి పడిన ఇంటి పై కప్పులు**

పెద్దవంగర, ఏప్రిల్ 7, (సూర్య న్యూస్); అకాల రాళ్లవాన బీభత్సానికి రైతన్నలు బాధపడుతున్నారు. సోమవారం రాత్రి సమయంలో ఆకస్మికంగా ఉరుములు మెరుపులతో రాళ్లతో కూడిన గాలివానకు అన్ని రకాల పంటలు నేలపాలయ్యాయి. గాలి బీభత్సానికి మామిడికాయలు నేల రాలడంతో మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. కోత దశలో ఉన్న వరి పంట వడగళ్ల వర్షానికి గింజలు రావడంతో పాటు పంట మొత్తం అడ్డం పడింది. దీంతో రైతులు నోటికందేబుక్కను అకాలంగా వచ్చిన రాళ్ల వాన బీభత్సంతో వరుణదేవుడు కారణమయ్యాడని వాపోతున్నారు. అతివేగంతో వీచిన గాలికి ఇంటిపై ఉన్న రేకుల పైకప్పులు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఇటు చెట్లు విరగడంతో అటు విద్యుత్ కు అంతరాయం కలిగింది. అర్ధగంట కురిసిన రాళ్ల వాన బీభత్సానికి రైతులకు నష్టం వాటిలిందని వడగండ్లతో కడగండ్లు మిగిలాయని ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.






# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



జనగామ అర్బన్, ఏప్రిల్ 07 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజలు పలు సమస్యలపై అందించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన 43 దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖలకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో ఆర్డిఓ గోపిరామ్, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల ఫలితాల్లో వంచనగిరి విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు



గీసుగొండ ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని వంచనగిరి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆర్.జెస్సికా ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో జిల్లా స్థాయిలో 77వ ఉత్తమ ర్యాంకు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఎన్.సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 86,667 విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా,తమ పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో 1843 వ ర్యాంకు,జిల్లా స్థాయి ఎస్సీ కేటగిరిలో 07,ఎస్సీ బాలికల విభాగంలో 2వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని జెస్సిక ను ప్రధానోపాధ్యాయులు ఎన్.సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు చంద్రకళ,కృష్ణవేణి, సాంబయ్య, రాజు, రజనీకాంత్, శిరీష అభినందించారు.

# పంచముఖిలో నేటి నుండి నిత్య హోమాలు

### హనుమాన్ మూల మంత్రం జపిస్తే దోషాలు దూరం

### ఆలయ ప్రధాన అర్చకులు - జాగర్లపుడి అయ్యప్ప శర్మ



గీసుగొండ ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ (సూర్య): శాంతి,సంతోషం, విజయం, సంపద,మంచి ఆరోగ్యం లభించాలంటే పంచముఖ ఆంజనేయ స్వామి మూలమంత్రం జపించాలని ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ అన్నారు.సోమవారం ఆలయంలో నిత్య హోమం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ మాట్లాడుతూ హనుమాన్ జయంతి వరకు ప్రతి రోజు ఆలయ ప్రాంగణంలో 41 రోజుల పాటు నిత్య హోమం జరుగుతుందని,హోమంలో కూర్చున్న వారు మూలమంత్రం జపిస్తే శాంతి,సంతోషం,విజయం,సంపద, మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు.దుష్ట శక్తుల నుండి సర్వ రక్షణ కోసం భక్తులు హనుమంతుడిని పూజిస్తారని, హనుమంతుని అనుగ్రహం, రక్షణ పొందాలనుకుంటే హనుమాన్ మంత్రాలను ఆచరించి,జపించాలని అన్నారు .హనుమంతుడు అనంతమైన శక్తి గల దేవుడని,.హనుమాన్ మంత్రాలను పఠించడం వల్ల భగవాన్ మహాబలి హనుమంతుని అనుగ్రహం లభిస్తుందని ,హనుమాన్ మంత్రం ఇబ్బందులు, సమస్యలు రాకుండా అధిగమించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా బ్రదర్స్,భక్తులు హోమంలో పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మడం మానేస్తే...లోన్లు ఇప్పిస్తాం



### పద్ధతి మార్చుకోకపోతే అమ్మకం దారులపై పిడియాక్ట్ కేసు

### 20 నెలల్లో రూ.14 లక్షల 80 వేల పెనాల్టీ

### తహసీల్దార్ - యం.డి రియాజుద్దీన్

గీసిగొండ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య): గుండంబా అమ్మకం మాని ఉపాధి కొరకు ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తు చేసుకుంటే వారికి సబ్సిడీ రుణాలను అందిస్తామని గీసుగొండ తహసీల్దార్ యం.డి రియాజుద్దీన్ తెలిపారు.గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ పరిధిలోని జాన్ పాకలో గుడంబా అమ్ముతూ పలు మార్లు పట్టుబడి, బైండర్ ఉల్లంఘించిన గంగ్ర కోట విజయ,తేజవత్ సునిత అనే ఇద్దరిని అరెస్టు చేసి తహసీల్దార్ ముందు సోమవారం ఎక్సైజ్ యస్ ఐ వై.జ్యోతి హాజరు పరిచారు.బైండోవర్ చేసి,పెనాల్టీ విధించిన వారిలో మార్పు లేకపోవడంతో తహసీల్దార్ రియాజుద్దీన్ రిమాండ్ కు ఆదేశించారు.కాగ ఎక్సైజ్ అధికారులు నర్సంపేట కోర్టులో హాజరు పరిచారు.ఈ సంధర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గత 20 నెలల్లో మండలములో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి 14 లక్షల 80 వేల పెనాల్టీ విధించినట్లు తెలిపారు.బైండోవర్ అయిన వ్యక్తులు గుడుంబా,గంజాయి అమ్మకాలు చెపడితే జైలుకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. ఇక నుండి పిడి యాక్ట్ నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మల్హార్, ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఎడ్లపల్లి, చిన్నతూండ్ల గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మంథిని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమార్షించారు. ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విజ్జగిరి లింగమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన అక్కినవేని మాంతయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాంతయ్య ను పరమార్షించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నతూండ్ల గ్రామంలో కోట ఎర్ర సమ్మయ్య ఇటీవల మరణించగ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మల్హార్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు, చిన్నతూండ్ల మాజీ సర్పంచ్ మమత నర్సయ్య, , మాజీ ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పద్దురావు, అయిలి కిష్టయ్య సోషల్ మీడియా ఇన్చార్జి అక్కినవేని సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకట్ రాజు, పులిగంటీ రాములు, అవిర్నేని పురుషోత్తం రావు, యూత్ అధ్యక్షులు ఆయిలి సతీష్, నాయకులు ఇండ్ల మహేందర్, అక్కినవేని సమ్మయ్య, ఇండ్ల శివ సారయ్య, గుంటోజి మల్లయ్య, కొలేటి సత్యనారాయణ, అక్కినవేని లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు

# ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**వేసవికాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో త్రాగునీరు సరఫరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ నమోదు వివరాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కురవి మండలం, రాజోలు గ్రామానికి చెందిన తాటిపాముల వర్ధయ్య తన భార్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిందని ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసారు. గూడూరు మండలం, ఏపూరి గ్రామానికి చెందిన బానోతు చందు మండలంలో అక్రమంగా ఫంక్షన్ హాలు నిర్మించారని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు.తొర్రూరు మండలం కాకతీయ కాలనీకి చెందిన దాసరోజు వినోద తాను నిరుపేద కుటుంబానికి చెందిన వారిని అని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా తనకు ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేశారు.జిల్లాలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, రాజీవ్ యువ వికాసం పథకం లో ప్రాధాన్యత కల్పించాలని, గిరిజన జర్నలిస్టు పిల్లలకు ఈఎంఆర్ఎస్





పాఠశాలలో విద్య కల్పించాలని దరఖాస్తు చేశారు.ఈ సోమవారం రెవెన్యూ విభాగానికి చెందిన దరఖాస్తులు (37), డి ఆర్ డి ఏ (5), వ్యవసాయం, (3) బీసీ వెల్ఫే ర్ (2), పంచాయతీరాజ్ (4), ఇలా వివిధ విభాగాలకు చెంది చెందిన మొత్తం (75) దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డివిహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ జి.మరియన్న డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ దేశీ రామ్, మెప్మా పీడీ విజయ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, ఏడి మైనింగ్ వెంకటరమణ, మత్స్యశాఖ అధికారి వీరన్న, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,ఏడి రాజేశం, ఉపాధి కల్పన అధికారి రజిత, ఈడబ్ల్యూఐడిసి డిఈ అరుణ్ కుమార్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేటర్ ఈడి శ్రీనివాస్, ఎల్డిఎం మూర్తి, డిఎం మార్కెటింగ్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని మండలాల నుండి ఉప తహసిల్దార్ లు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం**

**ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు






ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందించామని మళ్లీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు జి. స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 35 దరఖాస్తులు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 07 మేజర్ న్యూస్:ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటాం

**సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం**

**రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**మండలంలో రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దు**

**రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని**

**ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి**





పాలకుర్తి ఏప్రిల్ 07మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీ రెడ్డి సూచించారు.పాలకుర్తి మండలంలోని, ముత్తారం, లక్ష్మీనారాయణ పురం గ్రామల్లో ఐకేపీ, ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్,డి. ఆర్ డి ఏ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ వసంత,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఎంపీవో రవీందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్,ఐకేపీ ఏపీఎం నరేందర్,పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గీరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండి మదర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ,మండల నాయకులు బొమ్మగాని భాస్కర్, పెనుగొండ రమేష్,భూమా రంగయ్య, మేడారపు సుధాకర్ రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ని 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగ ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రూట్ మ్యాపును తయారుచేసి వెంటనే అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని కూడా వారంలోగా ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు సంచులు సరిపోను నిల్వ ఉంచాలని, ధాన్యము తూచే కాంటాలు సరిగా ఉన్నాయా లేదా అని ముందే చూసుకోవాలన్నారు. ధాన్యంలో తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో పేమెంట్స్ జరగాలని అన్నారు. క్రమ పద్ధతిలో రైతులకు కూపన్లు అందజేయాలని, వాటి ప్రకారంగానే కొనుగోలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి దరఖాస్తు లు స్వీకరించిన కమిషనర్**



వరంగల్ టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా ఫిర్యాదు ల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మా రెడ్డి ,డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి ,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా**

**అద్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి,సుధాకర్**







పరకాల , ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అద్యక్ష, కార్యద ర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గల ఉద్యోగుల విశ్రాంతి భవనంలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.




# యాసంగి ధాన్యం కొనుగోల ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సహకార శాఖ ,ఐకెపి, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ, అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో 2024 –25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం తో కలిపి మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ కౌసల్య దేవి, డీసీఎస్ఓ కిష్టయ్య,, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, మెప్మా డి ఎం సి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

## హనుమకొండి డిప్యూటీ డీఎంహోచ్వో పోరిక రవీందర్




ములుగు రూరల్ , ఏప్రిల్ 07 ( మేజర్ న్యూస్ సూర్య) : విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని ఆదిశగా ప్రోత్సహిస్తూ పాఠశాలలో బోధన జరగడం అభినందనీయమని హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ పోరిక రవీందర్, డాక్టర్ ఎం.శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలకు ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఫుడ్ ఫెస్టివల్స్ దోహదపడతాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల వంటకాలు రుచికరంగా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజర్స్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు, వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి ,ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులపై నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు పూడికతీత పనులు, భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనుల పురోగతి, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, బిహెచ్కె పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులను వర్షాకాలం కంటే ముందే పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంలో ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ పూల్ పునరుద్ధరణ పనులు వారంలో ప్రారంభించి నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు.


ప్రజల సందర్శనార్థం కలెక్టర్ పాత భవనాన్ని పునర్వినియోగం కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంత సేవకులుగా పనిచేస్తాం

## ఉచిత కంటి చికిత్స శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు

కాటారం, ఏప్రిల్ 07 , మేజర్ సూర్య న్యూస్: మంథని నియోజక వర్గ ప్రాంత సేవకులగా పనిచేస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు స్మారకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబులు ప్రారంభించారు. శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి వారు కాటారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాల లో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ... శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా కాటారం మండలం లో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేసినందుకు పుష్పగిరి





ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకోవాలని, చికిత్స అవసరం ఉన్న ప్రతి ఒకరికి ఉచితంగా వైద్య సేవలు అందించి కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు. మా కుటుంబంపై మీకున్న ప్రేమనురాగాలకు మేము ఎల్లప్పుడూ సేవకులుగా ఉంటామని, భవిష్యత్తులో మరిన్ని పేద ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను మీ ముందుకు తీసుకువస్తామని శ్రీను బాబు అన్నారు. అలాగే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా కంటి పరీక్ష యంత్రం ద్వారా పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ మధుసూదన్, మండల విద్యాధికారి మంతెన మౌనిక,మండల పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, తేప్పల దేవేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్, , మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, ఆత్మకూరి రాజయ్య యాదవ్, కోడి రవికుమార్, రఘువీర్, అరిగెల వెంకట్ రాజం గౌడ్, చీమల సందీప్, చిటూరి మహేష్ గౌడ్, జాడి మహేశ్వరి, లింగమల్ల శారద, వెంకట్ రెడ్డి, కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు..



## సమగ్ర సమాచారంతో డైరీ రూపకల్పన భేష్

### నగర మేయర్ గుండు సుధారాణి

### జేఏసీ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేయర్ కమీషనర్




వరంగల్ టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర సమాచారం తో డైరీ రూపకల్పన చేయడం భేష్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి ముఖ్య అతిథిగా మేయర్ హాజరై డైరీ క్యాలెండర్ లను సంయుక్తం గా ఆవిష్కరించారు. అనంతరం జే ఏ సి కోశాధికారి స్వర్జన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ డైరీ రూపకల్పన చాలా శ్రమతో పాటు వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, ఇందుకోసం కార్పొరేషన్ కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పొందుపరచటం అభినందనీయం అని అన్నారు. గత 15 సంవత్సరాల సుదీర్ఘకాలం గా నిర్విరామం గా జే ఏ సి ఆధ్వర్యం లో డైరీని రూపొందించడం హర్షణీయం అని ముఖ్యం గా ఉద్యోగులు సిబ్బంది రోజు వారిగా చేయాల్సిన విధి నిర్వహణను నమోదు చేసుకొని అమలు చేయడానికి దైనందిని (డైరీ) ఎంతో ఉపయుక్తం అని మేయర్ అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లో జేఏ సి ముందు వరసలో ఉంటూ సహకరిస్తున్నారని డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించడం ఆనందం గా ఉందని తెలిపారు. కార్యక్రమం లో జే ఏ సి అధ్యక్షులు బోట్ల రమేష్ ,గౌరవ అధ్యక్షులు ధర్మ రాజు, ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్, కోశాధికారి స్వర్జన్, రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, కార్యదర్శి బాలు నాయక్ ,ఉపాధ్యక్షులు రావుల ఆనంద్ తో పాటు ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలివేలు, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ ,రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం దివ్యాం గుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు బాధ్యతగా తమ తల్లిదండ్రులను పోషించి సంరక్షించాలని అన్నారు. వయో వృద్ధులను గౌరవించే గొప్ప సంస్కృతి మ నదని, వారితో గౌరవంగా ఉంటూ ప్రేమతో మసులుకోవా లని సూచించారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియమావళి రూల్స్ 2011 అమలు చేయడంతో పాటు వయో వృద్ధులను నిర్లక్ష్యం చేస్తూ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధుల సమస్యల వివరాలను సేకరించి, నెలకు ఒకసారి వృద్ధుల కుటుంబాలను సందర్శించి వారికి భరోసా ఇవ్వాల్సిందిగా ఎస్.హెచ్ ఓ లకు కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క వయోవృద్ధునికి ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలన్నారు. తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.వయో వృద్ధుల కొరకు జిల్లాలో డే కేర్ సెంటర్, అనాధలైన ఒంటరి వయోవృద్ధుల వృద్ధాశ్రమంను మంజూరు చేయవలసిందిగా సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , ఏసిపి తిరుపతి , డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు , ఎంజీఎం ఆర్ ఎం ఓ శశి కుమార్ , జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి , డీసీ హెచ్ .రామ్మూర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2బీహెచ్ కే ఇళ్ల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా లో ని ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి, బేస్మెంట్ దశకు ఎన్ని వచ్చాయి, ఏవైనా ఇబ్బందులు ఎదురవు తున్నాయా, తదితర వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని పేర్కొన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుంబాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితా ను సమర్పించాలని తెలిపారు. యూడిఐడి కార్డులు, చేయూత పెన్షన్లపై అధికారులతో చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెండు పంటలు నష్టపోయిన

# స్పందించని అధికారులు

### ఆదర్శ రైతు గోపాల్ రెడ్డి

### చెరువుకట్టమరమ్మత్తులు వెంటనే చేపట్టాలని

### రోడ్డుపై బైఠాయింపు

నెల్లికుదురు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్(సూర్య): గతంలోకురిసిన అత్యధిక వర్షాపాతంతో మండలంలోని చెరువులుకుంటలుతెగిపోయి రెండుపంటలు నష్టపోయినప్పటికీసంబంధిత అధికారులు స్పందించడం లేదనిఆదర్శ రైతు గోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని ఆలేరు గ్రామరైతులు, అఖిలపక్షాల నేతలుతెగిపోయిన చెరువు కట్టకు వెంటనే మరమ్మత్తులు చేయాలని రోడ్డుపై బైఠాయించిధర్నా చేయడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, సంబంధిత అధికారులతో చర్చించి ధర్నావిరమింప చేశారు.అనంతరం రైతులతో కలిసి మాజీ జెడ్పిటీసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాలకుచెరువులు తెగిపోవడంతో పంటలన్నీ కొట్టుకుపోయిరైతులు రోడ్డున పడ్డారని, అధికారులు వచ్చిసమాచారం సేకరించినప్పటికి ఇప్పటివరకు కూడా ఎటువంటి మరమ్మతులు చేయక పోవడం చాలా దురదృష్టకరమనిఅన్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఇప్పుడు పనులు చేపడితేనే రాబోయే వర్షాకాలానికి



నీరు నిలిచి రైతులు నష్టపోకుండా ఉంటారనిఅన్నారు. రైతులకష్టాలు ప్రభుత్వం తీర్చనట్లయితే అధికారం నుండి తప్పుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షరీఫ్,డైరెక్టర్లు తండా నరసయ్య,గ్రామశాఖ అధ్యక్షులు చారి, నరసింహుల గూడెం మాజీ ఎంపీటీసీవేషాల గుట్టయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయి

### తహసిల్దార్ కే రాజు

### ఇందిరమ్మఇండ్ల సర్వేపరిశీలించిన తహసిల్దార్, ఎంపీడీవో



నెల్లికుదురుఏప్రిల్ 7మేజర్ న్యూస్(సూర్య) : అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా అందుతాయని తహసిల్దార్ కే రాజు అన్నారు.సోమవారం మండలంలోని పైలెట్ గ్రామం హేమ్లా తండా, వస్త్రాం తండాఇందిరమ్మ ఇండ్లరిసర్వేనుతహసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలోవచ్చిన అభ్యర్థుల సమాచారం ప్రతి ఒక్కటి పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సమర్జిత్, కారోబార్ సునీల్ నాయక్ అధికారులుతదితరులుఉన్నారు.

# సరస్వతి పుష్కరాల పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి



**మే 4 వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి**

**భక్తులకు అందుబాటులోకి తేవాలి**

**సరస్వతీ పుష్కరాల పనుల లో**

**నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**






కాళేశ్వరం ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్ని చోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈ.ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ పిడి గణపతిలు ప్రజల నుండి పలు సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా స్వీకరించిన దరఖాస్తులు 93కాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.రెవెన్యూ సమస్యలపై 41 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన 52 దరకాస్తులు స్వీకరించారు. ముఖ్యమంత్రిప్రజా దర్బార్ నుండి జిల్లాకు వచ్చిన వినతులు సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని , లేని పక్షంలో సంబంధిత దరకాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో వారం వారం నిర్వహించే ప్రజావాణి లో ప్రజలు వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రీవెన్స్ లాగిన్ లో ఎక్కువ మొత్తం పెండింగ్ లో ఉన్న శాఖ అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యపై



ప్రత్యేక దృష్టి పెట్టాలని , గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవి తాగునీటి సమస్యలు ఎక్కడా సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటూ, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నీటి ఎద్దడి ఏర్పడితే ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలని, ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మంచి నీరు వృథా చేయొద్దని, ఈ విషయంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు వేసవి కాలంలో తీవ్రంగా ఎండ ప్రభావం ఉన్నందున ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి ని ఆదేశించారు. జిల్లాలో పొలాలకు సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణికి సూచించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# వెంటనే చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులతో వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ 106 వినతులను అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,జిల్లా అధికారులతోపాటు పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### -అత్యంత ప్రజాదారణ పొందిన పార్టీ బిజెపి మాత్రమే,

### -బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి



పెద్దవంగర, ఏప్రిల్ 7, (సూర్య న్యూస్‌భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం బిజెపి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బూత్ అధ్యక్షుడు జలగం ఆనంద్ బిజెపి జెండాను ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ మాట్లాడుతూ 45 ఏళ్ల క్రితం జన సంఘ్ నుండి ఏర్పడిన భారతీయ జనతా పార్టీని శ్యాంప్రసాద్ స్థాపించారని, 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, రెండు సీట్లతో మొదలై భారతదేశాన్ని పరిపాలించే దిశగా బిజెపి ఎదిగిందని దీనికి కార్యకర్తల కృషి, ప్రజల పట్టుదలతోనే అంచలంచలుగా బిజెపి ఒక శక్తిగా మారిందని అన్నారు.బిజెపి శ్రేణులు అందరికీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి మేడిపల్లి సోమన్న, మాజీ ఎంపిటిసి సాయిని ఝాన్సీ రవి, నాయకులు సురేష్, భాస్కర్, ముఖేష్, కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, శంకర్, కిరణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సూచిక బోర్డును ఢీకొట్టిన ట్రాలీ

### - ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



మరిపెడ,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య):ప్రమాదవశాత్తు ట్రాలీ రోడ్డు పక్కనే ఉన్న గ్రామ సూచిక బోర్డును ఢీ కొని ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామం శివారులు జాతీయ రహదారి 365పై సోమవారం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ కుటుంబం హైదరాబాద్ లోని నివాసముంటున్నారు. అయితే నేడు వారు హైదరాబాద్ లోని ఇల్లు ఖాళీ చేసి తిరిగి వారి సొంత ప్రాంతానికి ఓ ట్రాలీలో సామాన్లు తీసుకుని బయల్దేరారు.ఈ క్రమంలో ట్రాలీ డ్రైవర్ నిద్ర మత్తులోకి వెళ్లగా వాహనం అదుపుతప్పి బురహాన్ పురం వద్ద గ్రామ సూచిక బోర్డును బలంగా ఢీ కొట్టి పల్టీ కొట్టింది.ఈ ప్రమాదంలో ముందు కూర్చున్న వృద్ధికి కాలు విరగగా,కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి.వెనక కూర్చున్న ఇద్దరికి డ్రైవర్ కు స్వల్పగాయాలవగా క్షతగాత్రులను 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్..









మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా ఆసుపత్రిలోని పరిస్థితిని నేరుగా పరిశీలించిన వారు అక్కడి నిర్వహణ, సిబ్బంది హాజరు, వంటి అంశాలను సమీక్షించారు..ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరుకాని పరిస్థితిని గమనించారు. ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి, డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది వ్యవహరించటం అసహ్యం. సమయానికి విధులకు హాజరు కావడం ప్రతి ఉద్యోగి బాధ్యత. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు..

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన ఔషధాల సరఫరా, శానిటేషన్ మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే, విభాగాన్ని కూడా పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ తనిఖీలో వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కూడా పాల్గొన్నారు.

## ఘనంగా అవుతాపురం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు






### -పిఎంఎస్ హెచ్ఆర్ఐ పథకం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు,

### -జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్,

పెద్దవంగర, ఏప్రిల్ 7, (సూర్యా న్యూస్)అవుతాపురం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని అవుతపురం పిఎంఎస్ హెచ్ఆర్ఐ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్, మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ మాట్లాడుతూ పిఎంఎస్ఆర్ఐ పథకం ద్వారా వస్తున్నటువంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక వరం లాంటిదని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలను కల్పిస్తుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ మాట్లాడుతూ పీఎంఎస్ హెచ్ఆర్ఐ పథకాన్ని అన్ని పాఠశాలలకు విస్తరింప చేయాలని తద్వారా విద్యార్థులందరికీ సదుపాయాలు అందుతాయని, ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను కొండా లక్ష్మయ్య అమృతమ్మ పేర్ల మీద పూలకొండ డాక్టర్ లక్ష్మీనరసింహ మూర్తి డిగ్రీ కాలేజీ లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డబ్బులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, శేషవల్లి,లీలశోభారాణి, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, శ్రీనివాస్, మహబూబ్ అలీ,నరసయ్య, సమ్మయ్య, సోమయ్య, రామతార, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ ను రద్దు చేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 07(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 6 నుంచి వచ్చే నెల 5 వ తేదీ వరకు అమలు చేయనున్న సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్%-%30 ను వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే బి.ఆర్.ఎస్ రజతోత్సవ మహాసభను ప్రభుత్వం అడ్డుకునేందుకే సిటీ పోలీసు యాక్ట్ ను అమలు చేస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించిన వాళ్ల మీద అక్కసు వెళ్లగక్కుతున్నాడని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతూ పోలీస్ వ్యవస్థను సొంతానికి వాడుకుంటున్నాడని మండిపడ్డాడు. ఉద్యమకారులైన బిఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తేం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించే తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రజతోత్సవ సభ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టేందుకు బి ఆర్ ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

### బాబా అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలి

### - పార్టీలు ఆయన చెప్పినవి పాటించాలి

### - మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి



మరిపెడ,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య):దేశానికి స్వాతంత్రం సిద్ధించాకా..దేశంలో ప్రజాస్వామ్య పాలన, అన్నివర్గాలకు సమాన ప్రాధాన్యత,మహిళా లోక జాగృతి,షెడ్యూల్డ్ కులాల ఉన్నతికి,భావి భారతానికి ఉజ్వల భవిష్యత్ ఉండేలా రాజ్యాంగాన్ని లిఖించిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామంలో సర్గీయ రామసహాయం రంగారెడ్డి ఆర్థిక చేయూతతో గ్రామంలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్బంగ సీత వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేదనిదన్నారు.నేటి యువత,భారత పౌరులు ఆయన ఆలోచన విధానాలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు.అంతటి మహనీయుడైన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామ పెద్దదిక్కు ఇటీవల అనారోగ్యంతో మరణించిన రంగారెడ్డి కృషి చేయటం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు తమ బాగు కోరే వారిని నమ్ముకుని ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, మరిపెడ ఎంఈవో అనితా దేవి,గ్రామ పెద్దలు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, రామసహాయం ఆనంద్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,పాశం నరేష్ రెడ్డి,రామసహాయం అంజి బాబు,రామసహాయం రఘు నందన్ రెడ్డి,ఈర్ల రవి,సీత వీరభద్రం,నియోజకవర్గ నాయకులు నూకల అభివన్ రెడ్డి,వల్లూరి కృష్ణా రెడ్డి, కుడితి మహేందర్ రెడ్డి,పానుగోతు రాంలాల్,మెంచు అశోక్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రమేష్,మండల నాయకులు రాచకొండ అంజి,తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్, గ్రామ నాయకులు సీత అంజి,కొమ్ము అశోక్, పొలెపాక ఎల్లయ్య,గణేష్, ప్రవీణ్,వెంకన్న,ఎర్ర భిక్షం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి,మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ళ నవీన్,పాల్వాయి ఇద్దయ్య, సీనియర్ నాయకులు బందు పరశురాములు,బొజ్జ. విజయ్,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

### -ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### -టిడబ్ల్యూజెఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రం లో పనిచేస్తున్న గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి శిక్షణ పత్రాలు అందచేయాలనీ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజెఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం దళిత జర్నలిస్ట్, మహిళ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించి, శిక్షణ పత్రాన్ని అందచేశారు. అదే తరహా లో గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికీ శిక్షణ తరగతులు నిర్వహించలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు నిర్వహించి పత్రాలు అందచేయాలనీ కోరారు. దానితో పాటుగా ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్నా వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. రాజీవ్ గాంధీ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకున్న గిరిజన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరారు.



గిరిజన జర్నలిస్ట్ ల పిల్లలకు ఏకలవ్య మోడల్ రెసిడెన్సీ పాఠశాల లో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావుడ్యా రాము నాయక్, జిల్లా అధ్యక్షుడు తేజవత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్, నాయకులు శ్రీనివాస్ నాయక్,నర్సింహా నాయక్,మోహన్ నాయక్ ,తాటి సుదర్శన్, తిరుపతి నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్,ఈసం సురేష్, శ్రీ కుమార్, ప్రవీణ్, ఈసం నరేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు, సిబ్బంది జిల్లాను అగ్రభాగంలో ఉంచాలి





### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

### -ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

మహబూబాబాద్ ఏప్రిల్ 7,మేజర్ న్యూస్ (సూర్య):క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు, సిబ్బంది జిల్లాను అగ్రభాగంలో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, మానవ ఆరోగ్య హక్కును కాపాడేందు కు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందనీ అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందనీ ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కావున ఈ సంవత్సరం "ఆరోగ్యకర ఆరంభాలుయి ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిందనీ తెలుపుతూప్రజారోగ్యాని కి ములస్థంభం తల్లి బిడ్డల ఆరోగ్యం, తల్లి బిడ్డల ఆరోగ్యంపై పెట్టుబడులు పెట్టడం కుటుంబాల, ప్రభుత్వాల, నైతిక బాధ్యత మాత్రమే కాదు, సమాన, సుస్థిర, సుసంపన్న భవిష్యత్తు నిర్మాణానికి, మానవ జాతి మనుగడకు అత్యవసరమన్నారు.అనంతరం జిల్లా వైద్యాధికారులతో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ జిల్లాను అగ్రభాగంలో ఉంచేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారులు రామకృష్ణ, ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, శ్రీనివాస్, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ నీలోహన, సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన, నూనావత్ రమేష్



గూడూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోని శివాలయం వెనుకాల ఉన్న వీధి తంగేళ్లపల్లి.శ్రావణ్ ఇంటి నుండి నాంచారీ.వెంకన్న ఇంటి వరకు సిసి రోడ్డు మరమత్తు చేయుటకు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ ఎన్ రమేష్ పనులు ప్రారంభించారు.

### లాలు తండాలో సన్న బియ్యం పంపిణీ



ఇనుగుర్తి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇనుగుర్తి మండలంలోని లాలు తండాలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ బానోతు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జీవన్, శ్రీను, రాజు, అశోక్, వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### ప్రథమ బహుమతి విజేతకు రూ.10116 అందించనున్న సమ్మయ్య గౌడ్

### యువత పట్ల సమ్మి గౌడ్ సహాయ సహకారాలు ఆదర్శనీయం..

### డివైఎఫ్ఐ యువజన సంఘం





కేసముద్రం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్య వంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. అంతే కాకుండా క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని పెంచు కోవచ్చని చిలువేరు సమ్మయ్య గౌడ్ పేర్కొన్నారు.డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే సమ్మయ్య గౌడ్ సాను కూలంగా స్పందించి యువత చెడు దారి పడుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీ కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ.10,116 లు అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి.ఈ విజయ్ రూ. 5,015 లు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిశాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్,తీగల సునీత, మేన్సు పద్మ, వల్లాల రాజేందర్, వల్లాల శ్రవణ్, అనిల్, శాల్వా సుమన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు రామచంద్ర స్వామికి ఘనమైన వసంతోత్సవం



కాజీపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని మడికొండ మెట్టుగుట్టపై శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలలో భాగంగా నిత్య హెూమం బలిహరణ, వసంతోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి కే శేషు భారతి, రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లపు అర్జున్ ఆధ్వర్యంలో అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచెడు అభిలాష శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యం లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినత్సవ వేడుకలు...



కేసముద్రం,ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ (సూర్య): బిజెపి జాతీయ కమిటి , రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కేసముద్రం మండలంలో ఈనెల 6 నుంచి ప్రారంభమయిన బిజెపి ఆవిర్బావ దినోత్సవాలలో భాగంగా ఈనెల 12వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ తెలిపారు.సోమవారం బిజెపి ఆవిర్బావ దినోత్సవాల నిర్వహణ కేసముద్రం కన్వీనర్ బోగోజు నాగేశ్వరచారి అధ్యక్షతన కేసముద్రం మండల వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కేంద్రంలో జ్యోతిరావు పూలే సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు , న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. చారిత్రాత్మక ఉద్యమం ద్వారా బీజేపీ పార్టీ పుట్టిందని,1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ,అటల్ బిహారి వాజ్ పాయి,ఎల్ కె అద్వాని లాటి మహనీయులు పార్టీ స్థాపనకు కృషి చేశారని, వారి ఆధ్వర్యంలో ఆవిర్భవించిన బీజేపీ ఇప్పుడు కోట్ల మంది ఆశయాలను నెరవేరు స్తోందని అన్నారు.నేషన్ ఫస్ట్,పార్టీ నెక్స్ట్, పర్సన్ లాస్ట్ అనే నినాదపు పునాదులపై నిర్మితమై, ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ ఆలంబనగా క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంత రాయంగా నిమగ్నమై, అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ రాజకీయ ప్రస్తానం ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీహెూఆవిర్భ వించిందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ తెలిపారు.బిజెపి పార్టీ కార్యకర్తలుగా మనం గర్విద్దాం అని అన్నారు . రెండు ఎంపి సీట్ల నుండి మూడవ సారి అధికారం లోకి రావడానికి ఎందరో కార్యకర్తల, నాయకుల బలిదానాలు ఉన్నాయని గుర్తుచేశారు. అనుక్షణం వికసిత భారత్ కై పయనిద్దామని భారత ప్రధాని నరేంద్రమోడిహెూస్వప్నం నవభారత నిర్మాణంలో భాగస్వాములమవుదాం అని ఆయన పిలునిచ్చారు కార్యకర్తలకు,నాయకులకుప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్టీ అభిమానులకు, మద్దతుదారులకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి మాట్లాడుతూ...ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కార్యాచరణ గురించి చర్చించడం జరిగిం దన్నారు.రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి గురించి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీల గురించి జనజాగరణ నిర్వహిస్తామని రైతుల సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో హింస పెరిగిందని, సమస్యల పరిష్కారం కోసం మాట్లడితే కక్ష సాదింపు రాజకీయాలు చేస్తుందని పొదిల నరసింహ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టిలో చేరుతానని మహమూద్ పట్నం వాసి కసోజు కృష్ణమాచారి ఆసక్తి తో రాగ మండల అధ్యక్షుడు రమేష్ పార్టీ కండువ కప్పి ఆహ్వానిచారు. కేసముద్రం విలేజ్ లో వేల్పుల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో గ్రామశక్తి ఎదుర ఇంచార్జ్ శెట్టి నాగన్న పార్టీ జెండాను ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనబోయిన కరుణాకర్ పార్టీ జెండాను కాట్రపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాల్వాయి విజయ పాల్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలకు బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరుకాగా కార్యక్రమంలో బిజెపి ఆవిర్బావ దినోత్సవాల నిర్వహణ కేసముద్రం కో కన్వీనర్ చెల్లగొల్ల వెంకటేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహ రెడ్డి,జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకట్ రెడ్డి, బోనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు, వేముల సతీష్ రెడ్డి, మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు బచ్చు లక్ష్మీనారాయణ,మల్యాల రాములు, మంగిశెట్టి నాగయ్య, శింగంషెట్టి మధుకర్, యనమనగల్ల నవనీత్ , జుజ్జూరి వీరభద్ర చారి, పోలేపల్లి సంపత్ రెడ్డి,భాషబోయిన కుమార్, మూడవత్ అశోక్,జంగిటి అనిల్, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి కెనాల్ కాలువలో పడి వ్యక్తి మృతి



దంతాలపల్లి ఏప్రిల్07 (సూర్య న్యూస్) నర్సిపురం గ్రామం నెల్లూరు జిల్లా కు చెందిన మల్లీ ఏడుకొండలు తండ్రి చెంచు కిష్టయ్య వయసు 25 సంవత్సరములు కులము వడ్డెర వృత్తి సుతారి మేస్త్రి అనే వ్యక్తి ఈత కొరకు వెళ్లి కాలువలో మునిగి మృతిచెందినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు, వివరాల్లోకి వెళితే మృతుడు సుమారు నెలరోజుల నుండి దంతాలపల్లి కి చెందిన శ్రీనివాసరాజ్ అనే మరొక పెద్ద మేస్త్రి వద్ద పని చేస్తూ ప్రస్తుతం దంతాలపల్లిలోనే ఇతనితో పాటు మరో ఇద్దరు సుతారి మేస్త్రీలతో నివాస ఉంటున్నాడు. నిన్న అనగాఆదివారం రోజున సెలవు దినం కావడంతో మధ్యాహ్నం భోజనం అనంతరం నాలుగు గంటల సమయంలో దంతాలపల్లి గ్రామ శివారులో గల సూర్యపేట రోడ్డుకు ఉన్నటువంటి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఈత కోసమని వెళ్లి ఈత కొట్టే ప్రయత్నంలో నీట మునిగినాడు అతని కోసం నిన్న ఎంత వెతికిన దొరకలేదు మల్లీ ఈరోజు మృతుడు నీట మునిగిన కొద్ది దూరంలో ఒక కిలోమీటర్ దూరంలో తెలియాడుతుండగా పక్కన రైతులు గమనించి సమాచారం అందించారు.మృతుని బంధువులకు సమాచారం అందించడంతో వారు నెల్లూరు జిల్లా నుండి రావాలి కాబట్టి వారు వచ్చిన అనంతరం ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసీ పోస్టుమార్టం పూర్తి చేయడం జరుగుతుందని ఎస్సై తెలియజేశారు,ప్రస్తుతం మృతదేహాన్ని మహబూబాబాద్ మార్చురీ తరలించడం జరిగింది.

## జనవికాస ఆధ్వర్యంలో జలధానం చలివేంద్రం ప్రారంభోత్సవం




దంతాలపల్లి ఏప్రిల్07, (సూర్య న్యూస్) మండలంలోని ఆగ పేట లో జనవికాస ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ సహకారంతో జలదానం చలివేంద్రం ప్రారంభం చేయడం జరిగింది ప్రారంభోత్సవానికి మాజీకోపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్త అంతయ్య గ్రామపంచాయతీ సెక్రటరీ కోటేష్ మాట్లాడుతూ ఎండాకాలంలో రహదారులలో వెళ్లే వారికి కోసం జనవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జలదానం గొప్పదన్నారు,త్రాగడానికి నీళ్లు అడగాలని కాకుండా ఇక్కడ ఉన్నటువంటి చలివేంద్ర ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు జన వికాస చేసే కార్యక్రమాలు అనాథ పిల్లలు అనాథ వృద్ధులు వికలాంగులు మహిళా సాధికారతకు ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో కట్ల వెంకన్న కొత్తబిక్షమమ్మ, పూజరిఅరుణ,పూజరి ఉ ప్పమ్మ అక్కినపల్లి పూలమ్మ తాళం వాళ్ళని విజయ నిర్మల వజ్రమ్మ మౌనిక గ్రామ ప్రజలు సెంటర్ మేనేజర్ కందనూరి సుకన్య మార్గం శోభారాణి చిలకమారి యాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పాముకాటు బాధితుడికి ఆర్థిక సాయం అందించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోని వద్దెర గూడెం నివాసి సూర వెంకన్న కు ఇటీవలే పాము కాటు వేయడంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంకుడోత్ కొమ్మాలు నాయక్ సూర్య వెంకన్న ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల యాకయ్య. గూడూరు మండల కార్యదర్శి సూర గంగయ్య.గూడూర్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర్య శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు రాజేందర్.సాంబయ్య. పంగనపల్లి కృష్ణ. శివరాత్రి శ్రీను. ఓర్సు సూరయ్య. గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు హర్షనీయం

### - గ్రూప్ 1 ర్యాంకు అధికారి పార్థసారథి



మరిపెడ,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్(సూర్య):సాధారణంగా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తుంటారు కానీ ప్రజల దాహార్తి ఎండ నుంచి శారీరక ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని గ్రూప్ 1 ర్యాంకు అధికారి పార్థసారథి అన్నారు.సోమవారం తన సొంత మండలమైన మరిపెడలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి తండ్రి సోమయ్య జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మచ్చ వెంకటనర్సయ్య,ఆర్యవైశ్య సంఘంతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,మచ్చ వెంకటరామ నరసయ్య, పువ్వాడ హరిప్రసాద్, మధు,తల్లాడ సురేష్,బుద్ద శ్రీనివాస్,కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న,ఉప్పల వెంకటేశ్వర్లు,తల్లాడ లోహిత్,ఆర్య వైశ్య సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోనివద్దెర గూడెం నివాసి సూర వెంకటయ్య మరణించగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్లయ్య యాకయ్య. గూడూర్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర్య శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు రాజేందర్.సాంబయ్య. పంగనపల్లి కృష్ణ. శివరాత్రి శ్రీను. ఓర్సు సూరయ్య. గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అర్జునుడి వలె,లక్ష్యం వైపే గురి పెట్టాలి..











### - డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

### - దంతాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

దంతాలపల్లి,ఏప్రిల్ 07 (సూర్య న్యూస్): విద్యార్థులు కష్టపడి, ఏకాగ్రతతో చదివి వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు దంతాలపల్లి మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రామాయణంలోని పాండవులను- కౌరవులను గురించి చెబుతూ,కౌరవులకు గొడవలు పడే వ్యక్తిత్వము భుజబలం మాత్రమే ఉండేదని, పాండవులకు ఐదుగురే ఉన్నప్పటికీ బుద్ధి బలంతో పాటుగా ఏకాగ్రత, జ్ఞాన వికాసంతో కలిగి కష్టపడి అరణ్యవాసం అజ్ఞాతవాసాలను అధిరోహించి రాజ్యస్థాపన చేసిన పాండవులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు, అర్జునుడి వలె లక్ష్యం వైపు గురిని కలిగి ఉండాలని విద్యార్థులు వారు ఎంచుకున్న మార్గంలో చదువును కొనసాగించి ఉన్నతమైన చదువులతో ఉద్యోగాల అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు, అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు

ఎండాకాలంలో కూడా విద్యార్థులకు సమ్మర్ క్లాస్లు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు,పాఠశాల అభివృద్ధికి నాయకులు దాతలు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి, తాసిల్దార్ చంద్ర రాజేశ్వర్ ఎంపీడీవో వివేక్ రామ్ ఎ%శీ% ఈ ఓ శ్రీదేవి,ఏ ఎం సి వైస్ చైర్మన్ బట్టు నాయక్,నాయకులు పొన్నోటి బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి,లింగారెడ్డి, ఆవుల సురేష్ రాజేష్, మార్త శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సతీష్, యాకన్న, గండి వెంకటనారాయణ, రవీందర్, సంపేట సురేష్ అశోక్,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల కార్యాలయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసి పాలకుర్తి మండలంలో అత్యధిక సర్పంచులు ఎంపీటీసీలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిని తృతీలో సంక్షేమ పథకాలను గ్రామాలలోకి తీసుకువెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పై ఉందని ప్రతి ఒక్కరు బాధ్యతతో సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరే విధంగా అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండి మదర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ,మండల నాయకులు బొమ్మగాని భాస్కర్, పెనుగొండ రమేష్, మేడారపు సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నూనావత్ రమేష్

గూడూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని వద్దరిగూడెం కు చెందిన అతి బీద కుటుంబానికి చెందిన సుర.వెంకటయ్య అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం రోజున మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ ఎన్ రమేష్ మృతుని ఇంటికి వెళ్లి మృతుని పార్థివ దేహానికి పూలమాల తో నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దహన సంస్కారానికి సహాయంగా ఆర్థిక సాయన్న అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నబోయిన వెంకన్న మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## వంగర గురుకులాన్ని సందర్శించిన వైద్య విద్యార్థులు



భీమదేవరపల్లి, ఏప్రిల్ 07(మేజర్ న్యూస్ సూర్య):ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల విద్యాలయాన్ని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థులు సందర్శించారు. ముందుగా గ్రామంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను గూర్చి డా.రుబీనా, డా. రెహమాన్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు అందించే ఆరోగ్య సేవలను పరిశీలించారు. అనంతరం పీవీ రంగారావు బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలను కళాశాల ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానాను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని మెడికో టీం తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.నజియా, ప్రొఫెసర్ డా. మధుసూదన్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. బాలు, డా. గీతాంజలి, రీనాపాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



పెద్దవంగర,ఏప్రిల్ 7, (సూర్య న్యూస్)మండలంలోని అవుతాపురం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం అందజేశారు. అవుతాపురం పాఠశాలలో ఫస్ట్ అపాయింట్మెంట్ అయిన ఆ గ్రామ వాసి డాక్టర్ లక్ష్మీనరసింహమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు గత సంవత్సరం నుండి పాఠశాల పదవ తరగతి పరీక్షలలో మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన బి. రాకేష్, మధుప్రియ, శివానంద, అనూష,ల వరుసగా 4000, 2000,1000 చొప్పున నగలు ప్రోత్సాహకాలను కీర్తిశేషులు అయిన పాలకొండ లక్ష్మయ్య అమృతమ్మ జ్ఞాపకార్థంగా అందించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నందుకుగాను పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ లక్ష్మీనరసింహ మూర్తిని ఘనంగా సత్కరించారు.

గెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ బానోతు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జీవన్, శ్రీను, రాజు, అశోక్, వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్నేపల్లి ప్రధాన రహదారిపై విరిగిన చెట్లు
## స్పందించిన నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి



నర్సంపేట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట శివారులో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో మహేశ్వరం మరియు లక్నేపల్లి ప్రధాన రహదారిపై విరిగిన చెట్లు,విరిగిన చెట్ల తో ఆగిపోయిన వాహనాల రాకపోకలు. వెంటనే స్పందించిన నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి మరియు ఎస్ఐ అరుణ్ మరియు తమ బ్లూ కోల్ట్స్ సిబ్బందితో కలిసి జె సి బి సహాయంతో కూలిపోయిన చెట్లను తొలగించి, రోడ్డు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చేసిన సి ఐ నీ వారి సిబ్బందిని వాహనదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక విద్యా బోధకులు చూపే చొరవ అభినందనీయం..





### కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి...
### దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ...

కేసముద్రం,ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ (సూర్య): దివ్యాంగ విద్యార్థుల పట్ల, వారి అభివృద్ధి పట్ల ప్రత్యేక విద్యా బోధకులు చూపుతున్న చొరవ అభినందనీయం అని, వారి సేవలు ఆదర్శనీయమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షా, అలింకో వారు సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థులకు మంజూరు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థుల లోపాలను చూసి వారి తల్లిదండ్రులు బాధపడకుండా, వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాలను, సేవలను సద్వినియోగం చేసుకొని వారి అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే అన్ని పథకాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. మండలంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల పట్ల సమగ్ర శిక్షా ద్వారా ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్ స్టైఫండ్ అండ్ రీడర్ అలవెన్సులుఅందించబడుతున్నాయని, సోమవారం అందించే ఉచిత పరికరాల కోసం ఉచిత ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాగా ఉచిత ఉపకరణాల ఉపయోగం పై, వాటిని వాడే తీరుపై, తీసుకునే జాగ్రత్తల గురించి ఐ ఈ ఆర్ పి లు వెంకటరమణ, ఉపేందర్, స్పెషల్ ఎస్జిటి కపిల్ తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ఎంఈఓ రూపరాణి, అల్లం నాగేశ్వర్ రావు, రావుల మురళి, బిపిఎస్ కే సముద్రం స్టేషన్ హెచ్ఎం దేవ్ సింగ్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, మెసెంజర్ భానోత్ బిక్షపతి తో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం తీగా రం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ రాష్ట్ర అభివృద్ధి సంకల్పానికి నిదర్శనం.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పాలకుర్తి మండలంలోని తీగారం గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయమైన గృహావకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రేయస్సు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. పైలెట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనుంది," అని తెలిపారు. ఇల్లు లేని పేదలకు భద్రతతో కూడిన నివాస స్థలం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఎమ్మెల్యే అన్నారు. "ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆశ కలుగుతోంది. ఇది కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు, అది సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక" అన్నారు.గ్రామస్తులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం వాస్తుశాంతి కార్యక్రమం నిర్వహించి, లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య మంజుల భాస్కర్,డి. ఆర్ డి ఏ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ వసంత,తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, ఎంపీవో రవీందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్,పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గీరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు,పోగు శ్రీనివాస్,మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండి మదర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ,మండల నాయకులు బొమ్మగాని భాస్కర్, పెనుగొండ రమేష్,భూమా రంగయ్య, మేడారపు సుధాకర్, కుమార్ మరియు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్మీడీ రామాలయం క్షతగాత్రులను పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



పాలకుర్తి ఏప్రిల్ 07 మేజర్ న్యూస్(సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని వల్మిడి గ్రామంలోని రామాలయం వద్ద కుప్పకూలిన టెంట్లు (నిన్న) జరిగిన సంఘటన పెను దుమారు లేపాయి ఒక్కసారిగా టెంట్ కుప్పకూలడంతో 35 మందికి తీవ్ర గాయాలు కాగా 5 పరిస్థితి విషమంగా ఉన్నట్టు పాలకుర్తి ప్రభుత్వ దవాఖానలో వల్మీడీ రామాలయం వద్ద గాయపడిన మారబోయన మనశ్విని పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ లు సోమవారం ప్రభుత్వ దవాఖానలో పరామర్శించారు. వారు మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరి గాయపడిన వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, చెన్నూరు మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, బానోత్ మహేందర్ నాయక్, దొంతమల్ల గణేష్, లాకావత్ సురేష్ నాయక్, లాకావత్ వెంకట్ నాయక్ మరియు తదితరులు ఉన్నారు.

## నర్సంపేట విద్యార్థి కి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు.



నర్సంపేట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ (సూర్య):కరాటే లో మొట్ట మొదటి సారి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు పోటీలు నిర్వహించగా నర్సంపేట పట్టణం లోని ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పుట్టపాక నిశాంత్ నాన్ స్టాప్ గా రెండు గంటలు పాటు కరాటేలోనీ వివిధ రకాల స్టెప్స్ ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా ఈ అవార్డు అందుకున్న స్పెషల్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికేట్ అందుకున్న ఎస్కే జానీ మాస్టర్, త్రినాథ్ మాస్టర్, స్టూడెంట్స్ పుట్టపాక నిశాంత్ సాయి లను పాఠశాల యాజమాన్యం మరయు నర్సంపేట పురపాలక ప్రజలు అభినందించారు

## చెన్నారావుపేట రెండవ అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు కంటి పరీక్షలు



చెన్నారావుపేట ఏప్రిల్ 07,మేజర్ న్యూస్ (సూర్య):చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో సోమవారం రోజున నర్సంపేటకు సంబంధించిన ఆర్ బిఎస్ కె, టీం-ఏ, పిఎం ఓఓ, వి. రాంచందర్ తో కలిసి పిల్లలకు కంటి సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.భవిత మరియు డా. స్వర్ణలత పిల్లల ఎదుగుదల లోపం కు సంబంధించి ప్రశ్నలు అడిగి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. పోషకాహారలోపం, జన్యుపరమైన కారణాల వల్ల పిల్లలకు ఆహారం తినిపించాలని తల్లిదండ్రులు సెల్ ఫోన్లు ఇస్తుండటంతో ఆరేళ్లలోపు చిన్నారులకు దృష్టిలోపం ఇతర కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా దూరంగా ఉంచాలి అని తెలిపారు. తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలకు కంటి పరీక్షలు చేయించాలి. సమస్యలను ఇప్పుడే గుర్తిస్తే భవిష్యత్తులో ఇబ్బంది ఉండదు. కంటి చూపు మందగిస్తే బోర్డుపై అక్షరాలు కనిపించక చదువులో వెనుకబడతారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్మిత, ఏఎన్ఎం జులేఖ, అంగన్వాడి టీచర్ దేవమ్మ, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# నిందితున్ని అదుపులోకి తీసుకున్న పాలకుర్తి పోలీసులు



పాలకుర్తి ఏప్రిల్ 07మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం కేంద్రం లోని వావిలాల గ్రామంలో గత నెలలో బెల్లి మల్లేష్ యాదవ్ ఇంటిలో దొంగతనం జరుగ గా రెండున్నర తులాల బంగారం మరియు రెండు జతల కాళ్ల వెండి పట్టీలు గుర్తుతెలియని దొంగలు దోచుకెళ్లినారు ఇట్టి దొంగతనం గురించి ఫిర్యాదు దారుని నుంచి ఫిర్యాదు స్వీకరించి వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య గారి ఆధ్వర్యం లో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ మరియు కానిస్టేబుల్స్ రమేష్,రాజ్ కుమార్ ల తో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి క్లూస్ టీం మరియు ఫింగర్ ప్రింట్స్ నిపుణుల సహాయంతో నిందితుడు పాత నేరస్థుడు అయినటువంటి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం తులసియా తండా కు చెందిన బానోతు నవీన్ గా గుర్తించి అతని దగ్గర నుంచి చోరీ చేసిన సొత్తును రికవరీ చేసినారు. నిందితుడు గతంలో గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినాడు, జైలుకు వెళ్లి వచ్చిన కూడా భానోత్ నవీన్ లో మార్పు రాక,జల్సాలకు అలవాటు పడి దొంగతనం చేసి దొరికిపోయినాడు అని, నిందితుడు పై దొంగతనం కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం తరలించారని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత







## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

గూడూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలు అధిక ప్రాధాన్యత అని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు మండలంలో35 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని చంద్రుగూడెం లో సుమారు 35 లక్షల రూపాయల %ాజ% సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన నూతన సీసీ రోడ్డు నిర్మాణ సైడ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్నారు నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అనంతరం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం కేంద్రం లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించిందనీ అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో మార్చేందుకు కుట్ర చేస్తుందని అన్నారు . ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అక్రమాలకు పాల్పడవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి జిల్లా నాయకులు ప్రదీప్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, బొల్లికొండ మధు , అర్రెమ్ వీరస్వామి , చంటి స్వామి , రాసమల్ల యాకయ్య , శివరాత్రి సంపత్ , పేరాల సురేందర్ , వల్లేపు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల ఫోరంను సంప్రదించాలి.

### విద్యుత్తు వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాల చారి.



హసన్పర్తి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ (సూర్య). వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా కన్స్యూమర్ ఫోరం లో సంప్రదించి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని కమిషన్ చైర్మన్ ఎస్ వి.వేణుగోపాల చారి అభిప్రాయపడ్డారు. వినియోగదారులు తమకున్న సమస్యల్ని అధికారులు ఎవరైనా ఇబ్బందుల గురి చేస్తే వినియోగదారుల ఫోరంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు. హసన్పర్తి మండలం నాగారం సబ్ స్టేషన్ లో జరిగిన లోకల్ కోర్టు లో ఏడిఈ పి.అశోక్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల్ని చైర్మన్ కి విన్నవించుకున్నారు. కొన్ని సమస్యల్ని చైర్మన్ అక్కడికక్కడే పరిష్కరించారు. ఇంకేమైనా వినియోగదారుల సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్నత అధికారుల పరిష్కార వేదికలో సమస్యలు పరిష్కరించుకోవచ్చనన్నారు. ఈ లోకల్ కోర్టు ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా సూపరిండెంట్ మధుసూదన్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కే రమేష్ నెంబర్ టెక్నికల్ రౌతు చరణ్ దాస్, మెంబర్ ఫైనాన్స్ ఎం. రామారావు, ఇండిపెండెంట్ మెంబర్ హన్మకొండ టౌన్ డిఈ జీ.సాంబరెడ్డి హసన్పర్తి ఏడిఈ అశోక్, హసన్పర్తి ఏఈ శిరీష్ కుమార్, చింతగట్టు రూరల్ ఏఈ తరుణ్ కుమార్, చింతగట్టు టౌన్ ఏఈ సత్యనారాయణ తదితరులు వినియోగదారులు సిబ్బంది అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## గుంజేడు ముసలమ్మ ఆలయంలో ఘనంగా కుంజ కుసుమాంజలి సూర్య పెళ్లిరోజు వేడుకలు.



కొత్తగూడ ఏప్రిల్ 07 (మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని గుంజేడు ముసలమ్మ ఆలయ సన్నిధిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మంత్రి ధనసరి అనసూర్య సీతక్క తనయుడు సూర్య కుసుమాంజలి పెళ్లిరోజు వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆదేశానుసారం యూత్ మండల అధ్యక్షులు బోయనేని ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తేజావత్ దేశ్య,యాదగిరి కిరణ్ కుమార్, రాజు, మల్లేష్ యాదవ్, సురేష్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర లభిస్తుంది

### కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు

### ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్యరైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడ, నీర్మాల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఐకెపి ఎపిఎం వెంకట్ రెడ్డి మండల పార్టీ యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న ఐకెపి అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్,





### లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### ప్రస్తుత కాలంలో ప్రజలకు విద్య, వైద్యం భారం అవుతుంది.

### భవిష్యత్‌లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి.

### ఇలాంటి సేవా కార్యక్రమాలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నావంతు సహకారం అందిస్తా

### -వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

పెద్దవంగర, ఏప్రిల్ 7, (సూర్య న్యూస్)నిస్వార్థ సేవకు ప్రతిరూపమే లయన్స్ క్లబ్ అని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని అన్నారు. సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం పనిచేస్తున్నారని కొనియాడారు. 1996 నుండి లయన్స్ క్లబ్ పైన తనకు అవగహన ఉందని ఎంపీ తెలిపారు.లయన్స్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలనే సదుద్దేశంతో పెద్దవంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్ లేదా తొర్రూర్ కి వెళ్ళడం సాధ్యం కాని వారికి ఇప్పుడు పెద్దవంగరలోనే లయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షనీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ నిధుల నుండి లయన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్ లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

### మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ



దేవరుప్పుల ఏప్రిల్ 07 మేజర్ న్యూస్ సూర్యదేవరుప్పుల మండల కేంద్రంలోని ఏప్రిల్ 16 నుండి 20వ తేదీ వరకు నిర్వహించబోయే శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉప్పుల మల్లన్న దివ్య కల్యాణ మహోత్సవ వేడకకు హాజరు కావాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పర్వతగిరి లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ, ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మునగాల ఉమాప్రకష్, కసార్ల సోమారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదునూరి నరసింహారెడ్డి, చింత యాదగిరి, ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, తోటకురి కిష్టయ్య, జోగు సోమనర్సయ్య, శీల తిరుమలేశ్, బాషిపాక అబ్బయ్య, బొందుగుల సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.